IIT Hyderabad and Crimson Energy Experts Celebrate the First ANUGYAN Batch: 23 Engineers Complete Nuclear Technology Orientation Programme

Highlights:

- *Inaugural cohort of 23 participants completes the 3-month fully residential Nuclear Technology Orientation Programme (NTOP) at the IIT Hyderabad campus*
- *Graduates receive joint certification from IIT Hyderabad and Crimson Energy Experts, ready for roles across DAE institutions, PSUs, EPC contractors, manufacturers and nuclear technology suppliers*

IIT Hyderabad, November 2, 2026: The Indian Institute of Technology Hyderabad (IIT Hyderabad) and Crimson Energy Experts Pvt. Ltd. (CEEPL) today celebrated the successful completion of the inaugural batch of ANUGYAN – Nuclear Technology Orientation Programme (NTOP) at the IIT Hyderabad campus. A total of 23 engineers and industry professionals completed the three-month, fully residential programme, which commenced on August 3, 2026.

The valedictory ceremony address was delivered by Shri Ghanshyam Prasad, Chairperson, Central Electricity Authority (CEA), as Chief Guest and Prof. B. S. Murty, Director, IIT Hyderabad, who also presided over the function. The distinguished guests included Padma Shri awardees Dr. Chaitanyamoy Ganguly, retired Distinguished Scientist and former Chairman and Chief Executive, Nuclear Fuel Complex; Dr. Chandrakant Pithawa, eminent nuclear scientist; Shri R. S. Yadav, former Director, Reactor Projects Group, BARC and former Distinguished Scientist; Shri Dheeraj Pande, Director, Atomic Minerals Directorate for Exploration and Research (AMD) and Shri Shah Nawaz Ahmad, Senior India Advisor, World Nuclear Association, covering India, the Middle East and Southeast Asia.

Also present were IIT Faculty Dr. Saurabh Sandilya and Prof. Bhuvanesh Ramakrishna and other faculty members, Cmde. R. D. Mane (Retd.), Director and President (Nuclear) and Cdr. Binu Tom Jacob (Retd.), Chairman and Managing Director, Crimson Energy Experts Pvt. Ltd.

Developing Skilled Professionals for India's Nuclear Ambitions

Over twelve weeks, participants received structured training in reactor physics, thermal hydraulics, radiation shielding, Small Modular Reactors (SMRs), nuclear safety, quality assurance and the regulatory framework of the Atomic Energy Regulatory Board (AERB). The curriculum combined academic instruction with laboratory experiments, generic nuclear power plant simulator training, technical case studies and practical insights from experienced professionals associated with India's nuclear establishment, including BARC and NPCIL.

The programme was designed to bridge academic engineering education and the practical requirements of nuclear projects, equipping participants with an understanding of nuclear technologies, safety culture, quality standards and regulatory requirements. The successful completion of the inaugural batch marks an important milestone in industry–academia collaboration. The dignitaries appreciated the initiative for bringing together academic expertise

and industry experience to help develop a skilled, safety-conscious workforce for India's expanding nuclear sector.

With India pursuing its ambition of increasing nuclear power capacity from approximately 8.8 GWe towards 100 GWe by 2047, the demand for trained professionals across design engineering, manufacturing, construction, commissioning, operations, quality assurance and safety is expected to increase significantly. ANUGYAN aims to address this need while supporting emerging technologies, including SMRs and microreactors. Dignitaries Applauded the Initiative

Shri Ghanshyam Prasad, Chairperson, CEA, said: "Nuclear power will be an essential component of India's clean, reliable and round-the-clock electricity supply as the country advances towards its 2047 goals. Realising India's nuclear ambitions will require not only advanced technologies and infrastructure but also a strong pool of skilled professionals. Initiatives such as ANUGYAN, which bring academia and industry together, can play an important role in developing the human resources required by the sector. I congratulate IIT Hyderabad and Crimson Energy Experts on this commendable initiative and all 23 participants on successfully completing the inaugural programme."

Prof. B. S. Murty, Director, IIT Hyderabad, said: "ANUGYAN, a 3 month orientation program, was conceived to combine strong academic foundations with an understanding of the practical, technological, safety and regulatory requirements of the nuclear industry. The successful completion of the inaugural programme by 23 engineers in the field of nuclear technologies is an encouraging milestone and demonstrates the potential of the industry–academia model. I appreciate Crimson Energy Experts for partnering with IIT Hyderabad and bringing experienced nuclear professionals into this initiative. We will continue exploring opportunities for advanced academic programmes, research and technology development in nuclear energy."

Cmde RD Mane Director, and President- Nuclear Crimson Energy Experts Pvt. Ltd., said: "The successful completion of the first ANUGYAN batch marks the beginning of a dedicated talent pipeline to support India's expanding nuclear energy programme, including SMRs and new opportunities across the nuclear supply chain. Our objective was to go beyond classroom learning and give participants an appreciation of nuclear engineering in practice, particularly the importance of safety, quality, regulatory compliance and multidisciplinary teamwork. We are grateful to IIT Hyderabad, the distinguished dignitaries, senior nuclear experts, faculty and industry partners for their support in making this initiative successful."

The dignitaries and experts present appreciated the importance of sustained collaboration among academic institutions, industry and experienced nuclear professionals in preparing India's engineering workforce for the demands of the nuclear sector. The ceremony concluded with the presentation of joint certificates from IIT Hyderabad and Crimson Energy Experts to all 23 graduates. The programme is envisaged to evolve progressively towards longer-duration training and advanced academic pathways in nuclear technology. Admissions and announcements regarding the next batch of ANUGYAN will be made shortly.

About IIT Hyderabad:
IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Startups in a short span of 18 years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7th among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6th in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 588th in the QS World University Rankings 2027 and 270th in the QS Asian University Rankings 2026 (123rd globally in citations per faculty). IITH has recorded a major leap in the QS World University Rankings by Subject 2026, entering the global Top 400 in Engineering & Technology with a rank of 395, marking a sharp improvement from the 501–550 band in 2025. Among Stanford/Elsevier Global Top 2% Scientists of 2026, 17 and 23 faculty members of IITH are listed in the career-based and single year-based lists, respectively. IITH has been striving for excellence with its vision of "Inventing & Innovating in Technology for Humanity," guided by its newly adopted Sanskrit Motto, "नवोन्मेषेण देशनिर्माणम्" (Nation Building through Innovation).

With 355+ full-time Faculty, 350+ non-teaching Staff and 6110+ Students (PG + PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5980+ R&D Projects worth of Rs. 1880+ Cr (Rs. 245+ Cr funding in 2025-26), 14,580+ Publications, 3,04,270+ Citations, 168 h-index, 850+ Patents, 450+ granted patents (250 Patents in 2025, i.e., almost a patent on every working day in 2025), and 300+ Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

The thrust areas of research at IITH are: Next-Generation Telecommunications, Autonomous Navigation, Robotics & Intelligent Systems, Semiconductors & Devices, Additive Manufacturing, Advanced Materials & Critical Minerals, Materials characterisation, Catalysis, Healthcare, Energy, Sustainability, Climate Change, Smart Mobility, EV technology, Quantum technologies, Nuclear Energy, Computational Engineering, Design, AR/VR, Waste management, and Rural development.

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** *https://www.iith.ac.in/* **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

ఐఐటీ హైదరాబాద్, క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ఆధ్వర్యంలో తొలి 'అనుజ్ఞాన్' బ్యాచ్ విజయవంతంగా పూర్తి: న్యూక్లియర్ టెక్నాలజీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన **23** మంది ఇంజినీర్లు

ముఖ్యాంశాలు:

- ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో మూడు నెలల పాటు పూర్తిస్థాయి వసతి సౌకర్యంతో నిర్వహించిన న్యూక్లియర్ టెక్నాలజీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (NTOP) తొలి బ్యాచ్‌ను 23 మంది విజయవంతంగా పూర్తి చేశారు.
- శిక్షణ పూర్తి చేసిన వారికి ఐఐటీ హైదరాబాద్, క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ సంయుక్తంగా ధ్రువపత్రాలను అందజేశాయి. అణుశక్తి విభాగం (DAE) పరిధిలోని సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు (PSUs), ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ (EPC) కాంట్రాక్టర్లు, తయారీ సంస్థలు, అణు సాంకేతిక సరఫరా సంస్థల్లో ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను ఈ కార్యక్రమం అందించింది.

ఐఐటీ హైదరాబాద్, నవంబర్ **2, 2026:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐటీ హైదరాబాద్), క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CEEPL) సంయుక్తంగా నిర్వహించిన 'అనుజ్ఞాన్' – న్యూక్లియర్ టెక్నాలజీ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (NTOP) తొలి బ్యాచ్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో ముగింపు వేడుకలను నిర్వహించారు. ఆగస్టు 3, 2026న ప్రారంభమైన మూడు నెలల పూర్తిస్థాయి వసతి శిక్షణ కార్యక్రమాన్ని మొత్తం 23 మంది ఇంజినీర్లు, పరిశ్రమ రంగ నిపుణులు విజయవంతంగా పూర్తి చేశారు.

ఈ ముగింపు కార్యక్రమంలో కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ (CEA) చైర్‌పర్సన్ శ్రీ ఘనశ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ చైతన్యమోయ్ గంగూలీ (విశ్రాంత విశిష్ట శాస్త్రవేత్త, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ మాజీ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్), పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ చంద్రకాంత్ పిఠావా (ప్రముఖ అణు శాస్త్రవేత్త), శ్రీ ఆర్.ఎస్. యాదవ్ (బార్క్ రియాక్టర్ ప్రాజెక్ట్స్ గ్రూప్ మాజీ డైరెక్టర్, మాజీ విశిష్ట శాస్త్రవేత్త), శ్రీ ధీరజ్ పాండే (అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్), శ్రీ షా నవాజ్ అహ్మద్ (వరల్డ్ న్యూక్లియర్ అసోసియేషన్ సీనియర్ ఇండియా అడ్వైజర్ – భారత్, మధ్యప్రాచ్యం, ఆగ్నేయాసియా) విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

అలాగే ఐఐటీ హైదరాబాద్ అధ్యాపకులు డాక్టర్ సౌరభ్ సందిల్య, ప్రొఫెసర్ భువనేశ్ రామకృష్ణతో పాటు ఇతర అధ్యాపకులు, క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, ప్రెసిడెంట్ (న్యూక్లియర్) కమోడోర్ ఆర్.డి. మానే (రిటైర్డ్), సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కమాండర్ బిను టామ్ జాకబ్ (రిటైర్డ్) పాల్గొన్నారు.

భారత అణుశక్తి లక్ష్యాల సాధనకు నైపుణ్యం కలిగిన నిపుణుల తయారీ
పన్నెండు వారాల పాటు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో రియాక్టర్ ఫిజిక్స్, థర్మల్ హైడ్రాలిక్స్, రేడియేషన్ షీల్డింగ్, స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు (SMRs), అణు భద్రత, నాణ్యత హామీ, అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డ్ (AERB) నియంత్రణ విధానాలు వంటి కీలక అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు.
ఈ పాఠ్యప్రణాళికలో తరగతి గది బోధనతో పాటు ప్రయోగశాల ప్రయోగాలు, అణు విద్యుత్ కేంద్రాల సిమ్యులేటర్ శిక్షణ, సాంకేతిక కేస్ స్టడీలు, బార్క్ (BARC), ఎన్‌పీసీఐఎల్ (NPCIL) వంటి భారత అణుశక్తి సంస్థల అనుభవజ్ఞులైన నిపుణుల మార్గదర్శకత్వం కూడా ఉన్నాయి.
ఇంజినీరింగ్ విద్యకు, అణుశక్తి ప్రాజెక్టుల వాస్తవ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. అణు సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా సంస్కృతి, నాణ్యతా ప్రమాణాలు, నియంత్రణ అవసరాలపై అవగాహన కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం. తొలి బ్యాచ్ విజయవంతంగా పూర్తవడం పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సహకారంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. భారతదేశంలో విస్తరిస్తున్న అణుశక్తి రంగానికి నైపుణ్యం, భద్రతపై అవగాహన కలిగిన మానవ వనరులను అభివృద్ధి చేయడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖులు ప్రశంసించారు.
భారతదేశం ప్రస్తుతం సుమారు 8.8 గిగావాట్ల (GWe) అణు విద్యుత్ సామర్థ్యాన్ని 2047 నాటికి 100 గిగావాట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో డిజైన్ ఇంజినీరింగ్, తయారీ, నిర్మాణం, కమిషనింగ్, నిర్వహణ, నాణ్యత హామీ, భద్రత వంటి రంగాల్లో శిక్షణ పొందిన నిపుణుల అవసరం గణనీయంగా పెరగనుంది. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, మైక్రోరియాక్టర్లు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలోనూ 'అనుజ్ఞాన్' కార్యక్రమం తోడ్పడనుంది.

కార్యక్రమాన్ని ప్రశంసించిన ప్రముఖులు
కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీ ఘనశ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ:
"2047 లక్ష్యాల దిశగా భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో స్వచ్ఛమైన, విశ్వసనీయమైన, నిరంతర విద్యుత్ సరఫరాలో అణుశక్తి అత్యంత కీలక పాత్ర పోషించనుంది. భారత అణుశక్తి లక్ష్యాలను సాధించడానికి ఆధునిక సాంకేతికతలు, మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యం కలిగిన మానవ వనరులు కూడా అవసరం. విద్యాసంస్థలు, పరిశ్రమలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే 'అనుజ్ఞాన్' వంటి కార్యక్రమాలు అణుశక్తి రంగానికి అవసరమైన నిపుణులను తయారు చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ ప్రశంసనీయమైన కార్యక్రమాన్ని చేపట్టిన ఐఐటీ హైదరాబాద్, క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్

సంస్థలను, తొలి బ్యాచ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన 23 మంది అభ్యర్థులను అభినందిస్తున్నాను" అని తెలిపారు.

ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ:
"మూడు నెలల 'అనుజ్ఞాన్' ఓరియంటేషన్ కార్యక్రమాన్ని అణుశక్తి పరిశ్రమకు సంబంధించిన ఆచరణాత్మక, సాంకేతిక, భద్రతా, నియంత్రణ అవసరాలపై అవగాహనతో పాటు బలమైన విద్యా పునాదులను అందించేలా రూపొందించాం. అణు సాంకేతిక రంగంలో 23 మంది ఇంజినీర్లు తొలి శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం ప్రోత్సాహకరమైన మైలురాయి. పరిశ్రమలు, విద్యాసంస్థల భాగస్వామ్య నమూనాకు ఉన్న సామర్థ్యాన్ని ఇది నిరూపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్‌తో భాగస్వామ్యం ఏర్పరచుకుని, అనుభవజ్ఞులైన అణుశక్తి నిపుణులను భాగస్వాములను చేసిన క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ సంస్థను అభినందిస్తున్నాను. అణుశక్తి రంగంలో ఉన్నత విద్యా కార్యక్రమాలు, పరిశోధన, సాంకేతిక అభివృద్ధికి సంబంధించిన మరిన్ని అవకాశాలను పరిశీలిస్తాం" అని పేర్కొన్నారు.

క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, ప్రెసిడెంట్ (న్యూక్లియర్) కమోడోర్ ఆర్.డి. మానే (రిటైర్డ్) మాట్లాడుతూ:
"తొలి 'అనుజ్ఞాన్' బ్యాచ్ విజయవంతంగా పూర్తవడం భారతదేశంలో విస్తరిస్తున్న అణుశక్తి కార్యక్రమానికి అవసరమైన ప్రత్యేక నైపుణ్య మానవ వనరుల అభివృద్ధికి నాంది పలికింది. ఇందులో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, అణుశక్తి సరఫరా వ్యవస్థలో కొత్త అవకాశాలు కూడా ఉన్నాయి. తరగతి గది బోధనకే పరిమితం కాకుండా, అణు ఇంజినీరింగ్‌లో ఆచరణాత్మక అంశాలు, ముఖ్యంగా భద్రత, నాణ్యత, నియంత్రణ నిబంధనల అనుసరణ, వివిధ విభాగాల మధ్య సమన్వయంతో పనిచేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం మా లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ఐఐటీ హైదరాబాద్, విశిష్ట అతిథులు, సీనియర్ అణుశక్తి నిపుణులు, అధ్యాపకులు, పరిశ్రమ భాగస్వాములకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని అన్నారు.
భారత అణుశక్తి రంగం ఎదుర్కొనే భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఇంజినీరింగ్ నిపుణులను తయారు చేయడానికి విద్యాసంస్థలు, పరిశ్రమలు, అనుభవజ్ఞులైన అణుశక్తి నిపుణుల మధ్య నిరంతర సహకారం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన 23 మంది అభ్యర్థులకు ఐఐటీ హైదరాబాద్, క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ సంయుక్త ధ్రువపత్రాలను అందజేశారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి, దీర్ఘకాలిక శిక్షణ కార్యక్రమాలు, అణు సాంకేతికతలో ఉన్నత విద్యా అవకాశాల దిశగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. తదుపరి 'అనుజ్ఞాన్' బ్యాచ్ ప్రవేశాలు, సంబంధిత ప్రకటనలను త్వరలో వెల్లడించనున్నారు.

ఐఐటీ హైదరాబాద్ గురించి
2008లో స్థాపించబడిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (IITH), కేవలం 18 సంవత్సరాల కాలంలో విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, స్టార్టప్‌ల రంగాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF-2025) ప్రకారం, ఐఐటీ హైదరాబాద్ ఇంజినీరింగ్ విద్యాసంస్థల విభాగంలో దేశవ్యాప్తంగా 7వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మొదటి తరం ఐఐటీలలో ఒకదాన్ని అధిగమించింది. ఇన్నోవేషన్ విభాగంలో 6వ స్థానాన్ని సాధించింది. NIRF ర్యాంకింగ్‌లు ప్రారంభమైనప్పటి నుంచి ఇంజినీరింగ్ విభాగంలో దేశంలోని అత్యుత్తమ పది విద్యాసంస్థల్లో తన స్థానాన్ని కొనసాగిస్తోంది.

QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027లో ప్రపంచవ్యాప్తంగా 588వ స్థానం, QS ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో 270వ స్థానాన్ని సాధించింది. అధ్యాపకుల సంఖ్యకు అనుగుణంగా పరిశోధన ఉల్లేఖనాల (Citations per Faculty) విభాగంలో ప్రపంచవ్యాప్తంగా 123వ స్థానంలో నిలిచింది. QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ బై సబ్జెక్ట్ 2026లో ఐఐటీ హైదరాబాద్ గణనీయమైన పురోగతి సాధించింది. ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగంలో 2025లో ఉన్న 501–550 ర్యాంకుల శ్రేణి నుంచి 2026లో 395వ స్థానానికి చేరుకుని ప్రపంచంలోని అత్యుత్తమ 400 విద్యాసంస్థల్లో చోటు సంపాదించింది.

స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ గ్లోబల్ టాప్ 2% శాస్త్రవేత్తల జాబితా 2026లో ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన 17 మంది అధ్యాపకులు కెరీర్ ఆధారిత జాబితాలో, 23 మంది అధ్యాపకులు ఒకే సంవత్సరపు పరిశోధన ప్రభావం ఆధారిత జాబితాలో స్థానం పొందారు. "మానవాళి సంక్షేమం కోసం సాంకేతిక ఆవిష్కరణలు" (Inventing & Innovating in Technology for Humanity) అనే దార్శనికతతో, ఇటీవల స్వీకరించిన సంస్కృత నినాదం "नवोन्मेषेण देशनिर्माणम्" (ఆవిష్కరణల ద్వారా దేశ నిర్మాణం) స్ఫూర్తితో ఐఐటీ హైదరాబాద్ విద్య, పరిశోధన రంగాల్లో అత్యుత్తమ ప్రమాణాలను సాధించేందుకు కృషి చేస్తోంది. ప్రస్తుతం ఐఐటీ హైదరాబాద్‌లో 355 మందికి పైగా పూర్తికాల అధ్యాపకులు, 350 మందికి పైగా బోధనేతర సిబ్బంది, 6,110 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. వీరిలో సుమారు 60 శాతం మంది పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులే.

పరిశోధన రంగంలో ఐఐటీ హైదరాబాద్ విశేషమైన ప్రగతి సాధించింది. ఇప్పటివరకు రూ.1,880 కోట్లకు పైగా విలువైన 5,980కు పైగా పరిశోధన, అభివృద్ధి (R&D) ప్రాజెక్టులను చేపట్టింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.245 కోట్లకు పైగా పరిశోధన నిధులను సమీకరించింది. అలాగే 14,580కు పైగా పరిశోధన ప్రచురణలు, 3,04,270కు పైగా ఉల్లేఖనలు, 168 హెచ్-ఇండెక్స్ (h-index), 850కు పైగా పేటెంట్లు, 450కు పైగా మంజూరైన పేటెంట్లను నమోదు చేసింది. 2025 సంవత్సరంలోనే 250 పేటెంట్లు సాధించడం విశేషం. అంటే దాదాపు ప్రతి పని దినానికి ఒక పేటెంట్ సాధించినట్లయింది. ఐఐటీ హైదరాబాద్

నుంచి 300కు పైగా స్టార్టప్‌లు ఏర్పడ్డాయి. వీటి ద్వారా 1,100కు పైగా ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు రూ.1,500 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఐఐటీ హైదరాబాద్ ప్రధాన పరిశోధన రంగాల్లో తదుపరి తరం టెలికమ్యూనికేషన్స్, స్వయంప్రతిపత్త నావిగేషన్ వ్యవస్థలు, రోబోటిక్స్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్, సెమీకండక్టర్లు, పరికరాలు, అడిటివ్ మాన్యుఫాక్చరింగ్, అధునాతన పదార్థాలు, కీలక ఖనిజాలు, పదార్థాల లక్షణ విశ్లేషణ, ఉత్ప్రేరక శాస్త్రం, ఆరోగ్య సంరక్షణ, ఇంధన రంగం, సుస్థిర అభివృద్ధి, వాతావరణ మార్పులు, స్మార్ట్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహన సాంకేతికత, క్వాంటం టెక్నాలజీలు, అణుశక్తి, కంప్యూటేషనల్ ఇంజినీరింగ్, డిజైన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ (AR), వర్చువల్ రియాలిటీ (VR), వ్యర్థాల నిర్వహణ, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలు ఉన్నాయి.